క్లుప్తంగా

మొదటి ప్రయత్నంలోనే కొలువు

- ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించిన అరుణ్


ఎలుక అరుణ్

నేరేడుచర్ల : చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన ఎలుక అరుణ్. మొదటి ప్రయత్నంలోనే సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో ఉద్యోగం సాధించాడు. పెంచికల్‌దిన్నకు చెందిన ఎలుక సైదులు– రాధ దంపతులది నిరుపేద కుటుంబం. తమ కుమారుడిని కూలీనాలీ చేసుకుంటూ కష్టపడి చదివించారు. దీంతో అరుణ్ తన తల్లిదండ్రుల కష్టాన్ని, నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా అరుణ్‌ను తల్లిదండ్రులతో పాటు బంధువులు, స్నేహితులు అభినందించారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో కోదాడ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోదాడ : సూర్యాపేటలో డిసెంబర్ 1న నిర్వహించిన డాక్టర్ ఏఎస్‌రావు 34వ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి రెండవ లెవల్‌కు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల నిర్వాహకులు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. పట్టణంలోని జయ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు కె.మనస్విని, షేక్ అబ్దుల్ మునస్సీర్, జి.లలితాదిత్య, ఎస్.సాకేత్, పి.వికాస్, 10వ తరగతి నుంచి సీహెచ్.అక్షయ, ఎస్‌కె.ఇఫ్రాతస్నీమ్ రెండవ లెవల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. అదేవిధంగా ఎస్ఆర్ఎం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎస్‌కే. మాన, ఎస్.పూజిత, 10వ తరగతికి చెందిన బండి శ్రీవర్షిణి రెండవ లెవల్‌కు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబర్ 29న నిర్వహించే సెకండ్ లెవల్ పరీక్షకు విద్యార్థులు హాజరుకానున్నారు.

అంజిరెడ్డి మృతి బాధాకరం


అంజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ సారెడ్డి అంజిరెడ్డి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో నిర్వహించిన అంజిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాముల బ్రహ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం

నడిగూడెం : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో శనివారం ఎత్తిపోతల పథకాల నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎత్తిపోతల పథకాల్లో ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమను అర్హతలను బట్టి ఆపరేటర్, వాచ్‌మెన్‌లుగా కొనసాగిస్తామని మంత్రి ఉత్తమ్ హామీనివ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరట్ల ప్రసాద్, పందిరి శ్రీనివాసరెడ్డి, దేవరంగుల మహేష్, మొక్క రాంబాబు, దేవరం శ్రీనివాసరెడ్డి, కొమ్రరాజు కృష్ణయ్య పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు

మఠంపల్లి : దేశంలో, రాష్ట్రంలో మొదటి నుంచి ప్రజాతంత్ర ఉద్యమాలు నిర్వహించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 30న నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగ సభ కరపత్రాలను శనివారం ఆయన మండల కేంద్రమైన మఠంపల్లిలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, సీనియర్ నాయకులు దాశరథిరామకృష్ణ, చాంద్, మీరావలి, సైదావలి, ఇమాంహుసేన్, జాన్, సాయి, చిన్నజాన్, జమాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : కోదాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నానని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి తెలిపారు. శనివారం మునగాల మండలంలోని నర్సింహులగూడెం –జగన్నాథపురం గ్రామాల మధ్య రూ.1.37 కోట్ల వ్యయంతో చేపట్టబోయే రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా పార్టీ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, మండల నాయకులు అమరబోయిన మట్టయ్యయాదవ్, పంచాయతీరాజ్ డీఈ హర్ష, ఏఈ వసంత, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కోదాడ : సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇటీవల సంక్షేమ వసతి గృహాల్లో కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగాయని అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని నిర్వాహకులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ


మునగాల : నర్సింహులగూడెం -జగన్నాథపురం రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కర్రి శివ, తహసీల్దార్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే

అనంతగిరి : శ్రీ రఘునాథ రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన తీగల నర్సింహారావు ప్రమాణ స్వీకారానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోదాడ మండలం రామిరెడ్డిపాలెంలో దేవాలయ భూములను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతగిరి కొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం నూతన చైర్మన్ తీగల నర్సింహారావుతో ప్రమాణస్వీకారం చేయించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి, ఈఓ చలపతి, శంభిరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు,


కోదాడ : పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

వేనేపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రహదారులుగా మారుస్తాం

నడిగూడెం : మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. మండలంలోని సిరిపురం నుంచి రత్నవరం వరకు రూ.3.50 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ పనులకు ఆమె శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామీణ రోడ్లను పూర్తి స్థాయిలో బీటీ రహదారులుగా మారుస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుక్కూరి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ, మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి, కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, మొక్క భిక్షపతి, శెట్టి సతీష్, గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్, ప్రసాద్, మల్లేష్, అంజి, చలపతి, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి వినతుల వెల్లువ

నడిగూడెం : మండలంలోని సిరిపురం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మాదారం గ్రామానికి బీటీ రహదారి నిర్మించాలని, స్థానిక రంగనాయకస్వామి ఆలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పలువురు సిరిపురం గ్రామస్తులు కోరారు. ఈమేరకు శనివారం సిరిపురం గ్రామానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతికి వినతి పత్రాలు అంజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ ఉప సర్పంచ్ శెట్టి సతీష్, రంగనాయకస్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లేరి రమేష్ ఉన్నారు.


అనంతగిరి : ఆలయ చైర్మన్ నర్సింహారావుతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే


నడిగూడెం : సిరిపురంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

లోక్ అదాలత్ తీర్పులు శాశ్వతమైనవి

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్ : లోక్‌అదాలత్ తీర్పులు శాశ్వతమైనవని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని న్యాయస్థానాల ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో రాజీ పడిన కేసులలో అదే రోజున తీర్పులు వెలువరిస్తామని, ఆ తీర్పులే శాశ్వతమైనవని వాటిపై ఉన్నత న్యాయస్థానాలలో అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉండదని వివరించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. ఆస్తి సంబంధ వివాదాలను లోక్ అదాలత్‌లో సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కాగా, లోక్ అదాలత్‌లో 1,700 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ కేసులలో జరిమానాల రూపంలో రూ.15 లక్షలు కోర్టుకు చెల్లించారు. వివిధ బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయి రూ.35 వేలను చెల్లించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ బానోతు సురేష్‌కుమార్, లోక్ అదాలత్ సభ్యులు జుట్టుకొండ సత్యనారాయణ, శంకర్‌నాయక్, నారాయణరెడ్డి, కొట్టు సురేష్, ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు నరసింహారావు, న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, వెంకటేష్‌నాయక్, ఉదారి యాదగిరి, మోహన్, లతీఫ్, నాగరాజు, బి.నరేష్, వి.అంజయ్య, సీహెచ్.యాదగిరి, మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది రవి, సంధ్య, నయీమ్, పారా లీగల్ వలంటీర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, టెలికాం, తదితర శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో రాజీ పడితే కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షలు, పట్టింపులు పంతాలకు పోయి నష్టపోవద్దని, రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన అన్నింటిలో 2,132 కేసులు పరిష్కరించామని, రూ.10 లక్షల అపరాధ రుసుము వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాంరెడ్డి, పద్మ, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, పాలేటి నాగేశ్వరరావు, హనుమంతరావు, రంగారావు తదితరులు ఉన్నారు.


హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్


కోదాడరూరల్ : మాట్లాడుతున్న జడ్జి సురేష్

ఇథనాల్ కంపెనీ మూసివేయాలి

మోతె: రావిపహాడ్‌లో నిర్మిస్తున్న ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. కంపెనీని మూసివేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండో రోజైన శనివారం అప్పన్నగూడెం, మేకలపాడుతండా, గోల్‌తండా గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇథనాల్ కంపెనీ ప్రారంభం అయితే చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడుతారని, భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట భూములన్నీ ఎడారిగా మారుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, సోమగాని మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, కాసాని కిశోర్, గుగులోతు కృష్ణ, కొండ భాస్కర్, పాదపంగి ఈదయ్య, ఎలుగు మధు, కోడి లింగయ్య, కొప్పు వెంకన్న, పగిళ్ల సంగయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.


అప్పన్నగూడెంలో సీపీఎం పాదయాత్ర

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


హుజూర్‌నగర్ రూరల్ : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు


గరిడేపల్లి : దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాస్టర్ ఊట్కూరి రాజు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వర్తక సంఘం భవనంలో యునైటెడ్ క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్లు శామ్యూల్, గోవర్ధన్, సైమన్, డేవిడ్‌రాజు, రాంబాబు, దాసుబాబు, జాన్‌పాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లక్కవరంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ఉపేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కళ్యాణి, జెమ్స్, అజిత, జార్జి, శాంతమ్మ, ప్రభాకర్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పాస్టర్ ఊట్కూరి రాజు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గందే ఉపేందర్, మాజీ వార్డు మెంబర్లు కోటేశ్వరరావు, వెంకయ్య, మీసాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో అర్హులను గుర్తించాలి

చిలుకూరు : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హులను గుర్తించాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. శనివారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, కోదాడ నియోజకవర్గ హౌసింగ్ ఏఈ జేవీఎస్ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

అనంతగిరి : అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కాంక్రీట్ స్లాబ్ ఇళ్లు ఉన్న వారికి ఎట్టి పరిస్థితిల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించదన్నారు. ఇల్లు నిర్మించడానికి 400 చదరపు అడుగుల స్థలం ఉండాలన్నారు. అనంతరం ఎంపీడీఓ సుష్మ మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి పొందిన ఇంటి ధృవీకరణ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.హిమబిందు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయుని ఊరేగింపు


దత్తాత్రేయుని ఊరేగింపులో భక్తులు

హుజూర్‌నగర్ : దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకుని శనివారం హుజూర్‌నగర్‌లో దత్తాత్రేయుని ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాయిబాబా మందిరంలో షిరిడీ సాయి సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దత్తాత్రేయస్వామిని, సాయిబాబా విగ్రహాలను రథంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. భక్తుల భజనలచే కోలాటంతో ఇంటింటికీ తిరిగి భిక్షాటన చేశారు. కార్యక్రమంలో అర్చకులు జానకిరామశర్మ, సాయి సమాజం నిర్వాహకులు టి.అంజయ్య, వి.నాగేశ్వరరావు, టి.శేఖర్, ఎ.రాము, కె.రామ్మోహన్‌రావు, వి.వెంకయ్య, జి.రమేష్‌బాబు, ఎం.శ్రీనివాస్, గోపయ్య, గణేష్, నరసింహారావు, రమణ, సీతారామయ్య, దనేష్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, స్వామి, పద్మావతి, వెంకటలక్ష్మి, విజయ, మౌనిక, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

సినీనటుడు అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ తప్పిదమే

హుజూర్‌నగర్ : ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు చేయడం ప్రభుత్వం తప్పిదమేనని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు తమ తప్పుల్ని కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌ను మొదలు పెట్టారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతున్నారని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టాలి, నిలదీసి అడిగితే అరెస్టు చేయాలి ఇదే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసిన సిద్ధాంతం అని ఆయన ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని ఆరోపించారు. త్వరలో హుజూర్‌నగర్ సెంటర్‌లో బతుకమ్మ చేతబట్టిన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమర్‌గౌడ్, అప్పిరెడ్డి, బాలాజీనాయక్, నగేష్, రాంబాబు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశ్య వెంకటరెడ్డి సేవలు మరువలేనివి


పశ్య వెంకటరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు

హుజూర్‌నగర్ : సీపీఐ నాయకుడు పశ్య వెంకటరెడ్డి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. పశ్య వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం హుజూర్‌నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలను ఆధ్యాత్మికతను సమదృష్టితో చూసిన కమ్యూనిస్టు నాయకుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పశ్య పిచ్చమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

400 మందికి కంటి వైద్య పరీక్షలు


శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

మోతె : మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర విద్యా నిలయంలో టీటీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోడె వాసు ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ సూర్యాపేట చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్.. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్ర ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారుగా 400 మంది ప్రజలకు కంటి వైద్య పరీక్షలు చేశారు. 25 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపారు. ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లక్ష్మీ కాంతారావు, స్పందన క్లబ్ అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు ఉన్నం సత్యనారాయణరావు, మాజీ జెడ్పీటీసీ బయ్య నారాయణ, పాఠశాల కరస్పాండెంట్ జానిమియా, ప్రిన్సిపాల్ సఫియా, పాఠశాల డీన్, ఎండీ అజారుద్దీన్, డైరెక్టర్ సయ్యద్‌మియా, కోడె హరిబాబు, ఉపాధ్యాయులు సైదులు, నర్సయ్య, మల్లేష్, రమేష్, రేష్మ, శారద, వెంకన్న, నవ్య, తదితర ప్రజలు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మించనున్న కల్యాణ మండపం నిర్మాణానికి నడిగూడెంకు చెందిన గుండు గుండు లింగరాజు, సునీత దంపతులు రూ.10,116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకన్న, కోశాధికారి వందనపు సూర్యప్రకాషరావు, భోనగిరి ఉపేందర్ పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్ : పట్టణంలో నిరుపేద పి.తిరుపతమ్మ కూతురు రమ్య వివాహానికి ఎంజీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మేనేజర్ పాల్లెలి నరేశ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండా ఫణికుమారి, యడ్ల విజయ్, వీర్లపాటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

కోదాడరూరల్ : ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీఓ రాంచందర్‌రావు అన్నారు. పెరిగిన కాస్మోటిక్, మెస్ ఛార్జీలపై శనివారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వసతి గృహ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నూతన డైట్ చార్ట్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.వెంకటేశర్లు, వైస్ ప్రిన్సిపాల్ పి.అంజయ్య, పేరెంట్స్ కమిటీ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

నడిగూడెం : విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని డిప్యూటీ తహసీల్దార్ హేమలత, ఎంపీఓ విజయకుమారి కోరారు. ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీ పెంపు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన డైట్ మెనూను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, ఆర్‌ఐ గోపాలకృష్ణ, విద్యార్థి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత, తహసీల్దార్ సురగి సైదులు అన్నారు. శనివారం పట్టణంలోని రాంపురంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని వారు సందర్శించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వసతి గృహాల అధికారులు తదితరులు ఉన్నారు.

నూతన మెనూ ప్రారంభం

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నూతన మెనూను అధికారులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అస్గర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహం, రావినారాయణరెడ్డి కాలనీలో గల బీసీ బాలుర వసతి గృహంలో శనివారం అధికారులు నూతన మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. తహసీల్దార్ ధృవకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, వార్డెన్లు రవికుమార్, నసీమా, సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంపుపై మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. మండలంలోని వసతి గృహాల్లో వంట గదులు, స్టోర్ రూమ్స్, బాత్రూమ్‌లను అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పరిశీలించారు. స్థానిక బాలుర వసతి గృహంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. వార్డెన్ లేదా అధికారిగాని ముందుగా భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. బీసీ వసతి గృహంలో వార్డెన్ జ్యోతి, వైద్యాధికారి పూజమాధురి, ఎస్సీ వసతి గృహంలో ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్, వార్డెన్ నీలమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ దీప, ఎస్సీ బాలుర వసతి గృహంలో మండల వ్యవసాయాధికారి బి.రాజు, వైద్యాధికారి రవీందర్, కొక్కిరేణిలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్, ఎంఎల్‌హెచ్‌పీ అస్లామ్ పాల్గొనగా, నెమలిపురిలోని సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో మండల పంచాయతీ అధికారి దార శ్రీను, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : నూతన డైట్ చార్ట్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్ఓ ప్రదీప్తి, ప్రిన్సిపాల్


మునగాల : సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో డైట్ మెనూను ఆవిష్కరిస్తున్న అధికారులు


నడిగూడెం బాలికల గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెనూను ప్రారంభిస్తున్న అధికారులు


మునగాల : బీసీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న తహసీల్దార్


నేరేడుచర్ల : గురుకుల పాఠశాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు